క్లుప్తంగా

అభినందనలు

పూసపాటిరేగ (డెంకాడ): జొన్నాడ పైడితల్లి అమ్మవారి ఆలయం దేవదాయశాఖ నిర్వహణ లోకి వెళ్లేవిధంగా కృషిచేసిన నెల్లిమర్ల శాసనస భ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడును ఆయా గ్రామాలు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ మేరకు మోపాడలోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి సత్కరించారు. పైడితల్లి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలం గా స్పందించారు. అనంతరం ఈనెల 19, 20, 21 తేదీల్లో జరగబోయే జాతరకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కోటినాయుడు, రమేష్, ఈఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం, పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

నెల్లిమర్ల రూరల్: నిత్యం వ్యాయామం చేయ డంతో పాటు పౌష్టికాహారం క్రమంతప్పకుం డా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉం టారని టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, గ్రామపెద్ద రాంబార్కి రామారావు అన్నారు. మండలంలోని సీతారా మునిపేటలో స్ఫూర్తి సేవా సాధన సంస్థ ఆధ్వ ర్యంలో ఆరోగ్యంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రకృతి సిద్ధమైన కూరగాయలను తినాలని సూచించారు. అనంతరం ఆకుకూ రల విత్తనాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ స్టీవె న్‌పాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు ఓక్‌ల్యాండ్ విద్యార్థులు

పూసపాటిరేగ: స్థానిక ఓక్‌ల్యాండ్ పాఠశాల విద్యార్థులు కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీ లకు ఎంపికయ్యారు. విశాఖ పోర్ట్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీలలో నడిపేన తనూష, కాకి సుహాసిని, నడిపేన లోహిత గోల్డ్‌మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సి పాల్ సీహెచ్ రవి తెలిపారు. ఈ మేరకు విద్యార్థు లను పాఠశాల సిబ్బంది అభినందించారు.

వృద్ధులను కాపాడుకోవడం మనందరి బాధ్యత

విజయనగరం టౌన్: వృద్ధులను కాపాడుకో వడం మనందరి బాధ్యతని శ్రీనివాసా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ఆర్‌బీ రామానా యుడు అన్నారు. సోమవారం స్థానిక కణపా కలో ఉన్న నవజీవన్ వృద్ధాశ్రమంలో ఉన్న వృ ద్ధులను సత్కరించి, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు సంపాదనలో పడి తల్లిదండ్రులను అనాథాశ్ర మంలో వదిలేయడం సరికాదన్నారు. కార్యక్ర మంలో చింతపల్లి రమణ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు

భోగాపురం: మండలంలో ఉన్న పోలింగ్ కేం ద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జి. చంద్రకళ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మం డలంలోని ఉన్న 53 పోలింగ్ కేంద్రాలపై సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ శ్రీనివా సరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దాసరి బం గారయ్య, సెక్టార్ అధికారులు రమణమూర్తి, హరికృష్ణ, హేమంత్, చంద్రునాయుడు, లక్ష్మి, ఎస్తేరురాణి పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన గిరిజనులు

విజయనగరం అర్బన్: విశాఖపట్నం జిల్లా చిన్న గదిలి మండలం సింహాచలం కొండపై నివసిస్తున్న గిరిజనులు ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావును పట్టణంలోని అతని స్వగృహంలో సోమవారం కలిసి తమ సమస్యలను తెలియజేశారు. సింహాచలం దేవ స్థానం అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తున్నారని, విద్యుత్ బిల్లులు కూడా ఇవ్వకుండా చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నప్పటికీ తమ ఇళ్ల మర మ్మతులు చేపట్టేందుకు కూడా అనుమతిం చడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా శంకరరావు స్పందిస్తూ, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

క్రమశిక్షణ కలిగిన '1104 సంఘం'

విజయనగరం ఫోర్ట్: విద్యుత్ సంస్థలో 1104 సంఘం క్రమశిక్షణ కలిగిన సంఘమని ఏపీఈపీ డీసీఎల్ ఎస్ఈ ముప్పల లక్ష్మణరావు తెలిపారు. స్థానిక దాసన్నపేటలోని సంఘ కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లా యీస్ యూనియన్ (1104) 74 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికుల పక్షాన సంఘం చేస్తున్న పోరాటాలను అభినం దించారు. ఈఈ పూడి హరి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులు సేఫ్టీ పరికరాలు ఉపయోగించి విధులు నిర్వర్తిస్తే ప్రమాదాలు జర గవన్నారు. రూరల్ డివిజన్ ఈఈ సురేష్ మాట్లా డుతూ ఉద్యోగులు హక్కులు కోసం నినదించే ముందు బాధ్యతలు కూడా గుర్తించుకోవాల న్నారు.

వివక్ష నుంచి సంక్షేమం వైపు....

- అభివృద్ధిపథంలో వల్లూరు
- సంక్షేమ పథకాల ద్వారా రూ.20.99 కోట్ల లబ్ధి
- నాన్ డీబీటీ ద్వారా మరో రూ.6.43 కోట్లు
- సుమారు రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



రూ.75 లక్షలతో పునఃనిర్మించిన వల్లూరు తారురోడ్డు



నేడు: వల్లూరు ప్రధాన వీధిలో పూర్తయిన సీసీ రహదారి



నాడు: ఇళ్లల్లో చేరిన వర్షం నీరు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని వల్లూరు గ్రామ పంచాయతీ రాజకీయంగా, సామాజికంగా అత్యం త చైతన్యవంతమైన గ్రామం. ఈ సచివాలయం పరిధిలో బొడ్డపేట, పెద్దతరిమి, మల్యాడ మధుర గ్రామాలుండగా.. సుమారు 4,250 మంది జనాభా నివసిస్తున్నారు. ప్రతిపక్ష టీడీపీకి చెందిన వారే ఏళ్ల కాలం నుంచి పంచాయతీకి ప్రాతినిథ్యం వహిస్తు న్నప్పటికీ జరిగిన అభివృద్ధి మాత్రం శూన్యం . గత ప్రభుత్వ హయాంలో మండలానికి ఎంపీపీగా పనిచేసే నాయకత్వంతో పాటు రాష్ట్ర స్థాయి పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు కూడా ఈ గ్రామంలోనే ఉన్నా... గ్రామాన్ని అభివృద్ధి చేయ డంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారనే భావన ప్రజల్లో ఉండేది. ప్రధానంగా మధుర గ్రామాలు మినహా వల్లూరులో మెజార్టీ స్థానంలో వైఎస్సార్‌సీపీకు చెందిన వారే ఉండడం తో గత ప్రభుత్వంలో వివక్షత కొనసాగేది. ముఖ్యం గా గ్రామంలో సీసీ రహదారులు, కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో వర్షం పడేటప్పుడు ఇళ్ల ల్లోకి నీరు చేరి ప్రజలు నానా అవస్థలు పడేవారు.



వల్లూరు గ్రామ సచివాలయం



సంక్షేమంలో కూడా టీడీపీకి చెందిన వారికే లబ్ధి చేకూర్చి అర్హులకు మొండిచేయి చూపించారు. వైఎస్సార్‌సీపీకి అనుకూలం గా ఉన్నారనే ఏకైక కారణంతో పలు వీధుల్లో మౌలిక వసతులు కల్పించ కుండా ఇబ్బందులకు గురిచేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమం త్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్య తలు స్వీకరించిన రెండు నెలల్లోనే అర కోటికి పైగా నిధులు వెచ్చించి గ్రామం లోని అన్ని ప్రధాన వీధుల్లో సీసీ రహదారులు, డ్రెయిన్లు ఏర్పాటు చేశారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసి రూ.కోట్లలో లబ్ధి చేకూర్చారు.

కోట్లాది రూపాయల లబ్ధి..

అమ్మఒడి పథకం ద్వారా మొత్తం 509 మంది లబ్ధి దారులకు రూ.2.53 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిం ది. జగనన్న విద్యా దీవెన పథకం కింద 337 మంది విద్యార్థులకు రూ. 77 లక్షలు.. వసతిదీవెన కింద 262 మంది విద్యార్థులకు రూ.39 లక్షల లబ్ధి చేకూ రింది. పంచాయతీ పరిధిలని 713 మంది రైతులకు రూ.3.26 కోట్ల నగదును ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. పంటల బీమా కిం ద 38 మంది రైతులకు రూ.8.18 లక్షలు.. సున్నా వడ్డీ పంట రుణాల కింద 312 మంది రైతులకు రూ.7.31 లక్షలు.. ఇన్‌పుట్ సబ్సిడీ కింద మరో 108 మంది రైతులకు రూ.5.20 లక్షల సాయం అం దజేసింది. వైఎస్సార్ చేయూత కింద 365 మంది మహిళల ఖాతాల్లో రూ.1.67 లక్షలు.. ఆసరా ద్వారా 939 మందికి రూ.1.95 కోట్లను జమ చేసిం ది. వైఎస్సార్ సున్నావడ్డీ పథకంలో భాగంగా మొత్తం 1194 మంది పొదుపు సంఘాల మహిళ లకు రూ.21.41 లక్షల లబ్ధి చేకూర్చింది. ఇళ్లు నిర్మించుకునే 99 మంది లబ్ధిదారులగా నేరుగా రూ.1.33 కోట్ల చెల్లింపులు చేసింది. జగనన్న చేదోడు ద్వారా 47 మంది ఖాతాల్లో రూ.11.60 లక్షల నగదు జమైంది. వాహనమిత్ర, వైఎస్సార్ బీమా, జగనన్న తోడు, కోవిడ్ సహాయం, తదితర పథకాల ద్వారా ఈ ఒక్క పంచాయతీకే మొత్తం రూ.20.99 కోట్ల లబ్ధిని ప్రభుత్వం చేకూర్చింది.

నాన్ డీబీటీ ద్వారా రూ.6.43 కోట్లు..

జగనన్న విద్యా కానుక కింద 435 మంది విద్యార్థు లకు రూ.30.89 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎనిమిదో తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థు లకు రూ.7.40 లక్షల విలువైన బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేసింది. జగనన్న తోడు పథకం కింద 104 మందికి రూ.19.36 లక్షల రుణాలు అందజేసింది. జగనన్న గోరుముద్ద ద్వారా 411 మంది విద్యార్థులకు రూ.40.71 లక్షలు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 331 మంది లబ్ధిదారులకు రూ.61.99 లక్షలు ఖర్చు చేసింది. ఇళ్ల పట్టాలు, ఇంటింటికీ రేషన్, తదితర కార్యక్రమాల ద్వారా మొత్తంగా రూ.6.43 కోట్ల ప్రయోజనం కలిగింది.

అభివృద్ధి కార్యక్రమాల్లోనూ టాప్

వల్లూరు గ్రామంలోని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సుమారు. రూ.1.25 కోట్లతో సీసీ రహదారులు, డ్రెయిన్లు, గ్రామ సచివాలయం, రైతుభరోసా భవ నాలు ఏర్పాటు చేశారు. సుమారు రూ.2.50 లక్షల నిధులతో ప్రస్తుతం రెండు గ్రావెల్ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. నాడు – నేడు కింద రూ.25 లక్షలతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేశారు. మరో రూ.27 లక్షల నిధులతో ఇంటింట కుళాయిల ఏర్పాటు పనులు జరుగుతు న్నాయి. ఎప్పటి నుంచో శిథిలావస్థకు చేరిన వల్లూరు తారు రోడ్డును రూ.75 లక్షల నిధులతో పునఃనిర్మించారు.

పార్టీలకతీతంగా మంచి..



వల్లూరు పంచాయతీలో పార్టీలక తీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయి. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటి లోనూ పథకాల ద్వారా లబ్ధి పొందినవారున్నారు. గత ప్రభుత్వంలో పథకాలు అందించడంలో పాలకులు వివక్షత చూపించే వారు. టీడీపీ ప్రభుత్వంలో వచ్చిన అరకొర పథ కాలు కూడా వాళ్ల పార్టీకి చెందిన వారికే ఇచ్చారు. ప్రస్తుతం ఆ విధానం మారడంతో ప్రజలు సం తోషం వ్యక్తం చేస్తున్నారు.

– పంచాది శ్రీరాములనాయుడు, గ్రామపెద్ద, వల్లూరు గ్రామం

అన్ని ప్రధాన వీధుల్లోనూ సీసీ రహదారులు, కాలువలు



మా గ్రామానికి చెందిన వ్యక్తి ఎంపీపీగా పని చేసినప్పటికీ అభి వృద్ధిని చేయలేకపోయారు. సీసీ రహదారులు, కాలువలు లేక వర్షం నీరు ఇళ్లల్లోకి చేరి నరకం అనుభవించే వారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటనే ప్రజా ప్రతినిధుల సహ కారంతో అన్ని ప్రధాన వీధుల్లోనూ సీసీ రహదా రులు, డ్రెయిన్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశాం. ప్రస్తుతం ఇంటింట కుళాయి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

– కంది శ్రీనివాసరావు, గ్రామపెద్ద, వల్లూరు గ్రామం

అంతా మంచే జరిగింది



జగన్‌బాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అందరితో పాటు నా కుటుంబానికి ఎంతో మేలు జరిగింది. లబ్ధి పొందిన నేను పొందలేదని కొంతమందిలా దగాకోరు మాటలు చెప్పలేను. వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, వైఎస్సార్ పింఛన్ కానుక, మనవ ళ్లకు జగనన్న అమ్మఒడి పథకాలు అందాయి. ఇం టివద్దకే పథకాలు అందిస్తూ ఎంతో మేలు కలిగిం చారు. జరిగిన మంచిని కూడా చెప్పలేని దుస్థితిలో కొంత మంది పంచాయతీ ప్రజలు ఉండడం బాధాకరం.

– దేబార్కి అర్జునమ్మ, లబ్ధిదారు, పెదతరిమి గ్రామం

నిర్లక్ష్యం తగదు...

- ఎంపీపీ మహంతి కల్యాణి



మాట్లాడుతున్న ఎంపీపీ కల్యాణి

పూసపాటిరేగ: విద్యాశాఖ భవన నిర్మాణాలపై అధి కారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు సభ్యులు మండిపడ్డారు. సోమవారం స్థానిక మం డలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మహంతి కల్యాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పతివాడ ఎం పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనాయుడు మాట్లా డుతూ.. సభ్యులు సభలో ప్రశ్నించిన అంశాలను నోట్ చేసుకుని వచ్చే సమావేశంలోగా పరిష్కరించా లన్నారు. వెంపడాం సర్పంచ్ పి. కుమార్ మాట్లాడుతూ.. సర్వశిక్షాభియాన్ అధికారులు భవన నిర్మాణాలకు మెటీరియల్ మంజూరు చేసి, నిర్మాణాలు చేయడానికి వెనుకంజ వేయడంతో సామగ్రి తుప్పుపట్టి పాడవుతోందని సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలపరిధిలో చాలా గ్రామాలలో అదే పరిస్థితి ఉందని చెప్పారు. కందివ లస వ్యవసాయ సహాయకుడు అమల్‌రాజ్ నిర్లక్ష్యం గా విధులు నిర్వహించడంతో సరెండర్ చేయాలని సభ్యులు తీర్మానించారు. దీనిపై ఉన్నతాధికా రులకు నివేదిస్తామని వ్యవసాయ అధికారి కె. నీలిమ తెలిపారు. మండల పరిధిలో 3200 ఎకరా లలో మొక్కజొన్నసాగు జరుగుతోందన్నారు. 6027 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రైతులు అకౌం ట్‌లలో 13.13 కోట్లు జమచేసినట్లు చెప్పారు. చిం తపల్లిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎం పీటీసీ సభ్యుడు మైలపల్లి తాత అధికారులను కోరారు. వైద్యాధికారి భాగ్యరేఖ మాట్లాడుతూ, పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిం చాలని కోరారు. బరిణికాం, కోనాడలో తాగునీటికి కుళాయి నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీటీసీ సభ్యులు డి.సునీత, డి. అప్పలనర్సమ్మ సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యు రాలు మహంతి సీతాలక్ష్మి, వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్, ఎంపీడీఓ ఎం.రాధిక, డిప్యూటీ తహసీల్దార్ పి. లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం చేరుకున్న పీవీఆర్ పాదయాత్ర



భోగాపురం: పల్లంట్ల వెంకట రామారావును సత్కరిస్తున్న తెలగ కులస్తులు

భోగాపురం: తెలగ కులస్తులను బీసీల్లో చేర్చాలని కోరుతూ ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం నాయ కుడు పల్లంట్ల వెంకట రామారావు (పీవీఆర్) ఇచ్ఛా పురం నుంచి పాయకరావుపేట వరకు చేపట్టిన పాద యాత్ర సోమవారం భోగాపురం గ్రామానికి చేరుకుం ది. ఈ సందర్భంగా తెలగ కులానికి చెందిన పలు వురు ప్రజా ప్రతినిధులు వెంకట రామారావును కలిసి దుశ్శాలువాలు, గజమాలతో సత్కరించి సం ఘీబావం తెలియజేశారు. ఈ సందర్భంగా పీవీఆర్ మాట్లాడుతూ, తెలగ సామాజికవర్గానికి చెందిన వారిలో అధికశాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉండి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి తెలగాలను బీసీల్లో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో కాకర్లపూడి శ్రీనివాసరాజు, పడాల భానుప్రకాష్, పడాల శ్రీనివాసరావు, కొమ్మూరు సుభోషణరావు, సుందర హరీష్, పోతి రెండి గోపి, ఆళ్ల ఉదయబాబు, బాలిపల్లి సత్తిబాబు, అడపా ప్రసాద్, వరుపుల గిరి, గుండపు నానాజి, సూరిబాబు, లోకం ప్రసాద్, పల్లంట్ల శ్రీనివాసరావు, కర్రోతు సత్యనారాయణ, నీలాపు అప్పలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి..

విజయనగరం టౌన్: తెలగ సంక్షేమ సంఘ ఉత్తరాంధ్ర నాయకుడు పీవీఆర్ చేపట్టిన పాదయా త్రను విజయవంతం చేయాలని సంఘ జిల్లా నాయకుడు ముంగం శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, తెలగ కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉండడం వల్ల చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిం దన్నారు. రాబోయే ఎన్నికలలో రాజకీయ పార్టీలు తెలగ కులస్తులను బీసీలో చేర్చుతామని మేనిఫె స్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డాక్టర్ రావాడ అప్పారావు, పెద్ది లక్ష్మీనారాయణ, కోలా నారాయణ, అప్పారావు, పుప్పాల అప్పల రాజు, మాత గాయత్రి, అంట్యాకుల శంకరరావు, చిక్కాల శశిభూషణరావు, సుంకర సూర్యనారా యణ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

- సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ప్రొఫెసర్ చంద్రమోహన్



సత్కారం పొందుతున్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ప్రొఫెసర్ చంద్రమోహన్

విజయనగరం అర్బన్: సాంకేతిక విద్య కోర్సులో ప్రతిభ చూపడంతో పాటు నైపుణ్యాలను మెరుగుప రచుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ప్రొఫెసర్ చంద్రమోహన్ అన్నారు. జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఇం జినీరింగ్ స్టూడెంట్స్' అనే అంశంపై సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఇం జినీరింగ్ విద్యలో ప్రతిభతో పాటు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం కీలకమన్నారు. అనంతరం ముఖ్య అతిథిని నిర్వాహకులు ఘనంగా సత్కరిం చారు. విభాగాధిపతి డాక్టర్ సి.నీలిమాదేవి అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.గురునాథ్, సదస్సు కోఆర్డినేటర్ వి.మణికుమార్, విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణ షెడ్యూల్ మార్చాలి

విజయనగరం అర్బన్: బోధనా తరగతులను పరిశీలించుటకు ఈ నెల 13వ తేదీన నుంచి ఉపాధ్యాయులకు ఇస్తున్న రెండు విడతల శిక్షణ కార్యక్రమాల షెడ్యూల్‌ను వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సం ఘ రాష్ట్ర కార్యదర్శి ఈ.రామునాయుడు, జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివా సరావు, వీవీజే సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి బోధి స్తున్న స్కూల్ అసిస్టెంట్లకు బోధన బాధ్యత ఉం దని, ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షల అనంతరం శిక్షణ షెడ్యూల్ నిర్వహించాలని కోరారు.

నేడు మార్కెట్ ఆశీలకు వేలంపాట

విజయనగరం: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25) గాను మార్కెట్ ఆశీలు వసూలుకు మంగళవారం ఉదయం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహిం చనున్నట్లు కమిషనర్ ఎం. మల్లయ్యనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు నేరుగా హాజరుకావాలని కోరారు.

సందర్శన

భోగాపురం: మండలంలోని పోలిపల్లో గ్రామం లో కొలువైన పైడితల్లి ఆలయాన్ని రూ. 40 లక్షల దేవదాయశాఖ నిధులతో పునఃనిర్మిం చారు. ఈ మేరకు ఆలయాన్ని ఎమ్మెల్యే బడ్డు కొండ అప్పలనాయుడు సోమవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఆయన వెం ట ఆలయ కమిటీ చైర్మన్ కర్రోతు పైడిరాజు, సర్పంచ్ కర్రోతు వెంకటరమణ, పతివాడ రామకృష్ణ, కర్రోతు శంకర్ పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీలకు స్పందన

విజయనగరం అర్బన్: ఆర్టీసీ సంస్థ నిర్వహి స్తున్న రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక కస్పా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన చిత్రలేఖన పోటీలకు విశేష స్పం దన లభించింది. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా విజ యనగరం డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, రవాణా నిబంధనలపై బాల్యం నుంచే అవగాహన ఉంటే ప్రమాద రహిత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర రావు, బి.ఆదినారాయణ, పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లకు దూరం

నెల్లిమర్ల: విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని భోగాపురం సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. పట్టణంలోని అదిత్య విద్యాల యంలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెల్‌ఫోన్ల వినియోగం వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో.. అన్ని అన ర్థాలు కూడా ఉన్నాయన్నారు. అవసరమైతే తప్ప విద్యార్థులు సెల్‌ఫోన్లు వినియోగించకూడదని సూచించారు. ఓటర్ దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజే తలకు సీఐ సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అమృత, ఎస్సై రామగణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్షేత్ర వైభవాన్ని కొనసాగించండి..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



ఎమ్మెల్యే బడ్డుకొండను ఆశీర్వదిస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: సిబ్బందిని సమన్వయం చేసుకుం టూ పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామ స్వామి దేవస్థానం వైభవాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఇటీవల రామతీర్థం ఈఓగా బాధ్యతలు స్వీకరిం చిన వై. శ్రీనివాసరావు అర్చకులతో కలిసి ఎమ్మెల్యే అప్పలనాయుడును డెంకాడ మండలంలోని మోపాడలో సోమవారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకో వాలని సూచించారు. దేవదాయశాఖ ఆధ్వర్యంలో పునఃనిర్మించిన పోలిపల్లి పైడితల్లి ఆలయ ప్రారంభ ోత్సవానికి రావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆశీర్వచనాలు అంద జేశారు. కార్యక్రమంలో సిబ్బంది తులసి, రామారావు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

విజయనగరం రూరల్: పట్టణంలోని ఎత్తుబ్రిడ్జి సమీపంలో విశాఖ రోడ్‌లో కొత్తగా నిర్మించిన ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం కమ్యూనిటీ భవనాన్ని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, సంఘ అభివృద్ధిలో సహ కారం అందిస్తానని చెప్పారు. అనంతరం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావును ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం: భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

సహకారం అందిస్తాం...

విజయనగరం: ప్రభుత్వ డ్రైవర్లకు సహకారం అంది స్తానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. కమ్యూనిటీ హాల్‌లో ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, డ్రైవర్లందరూ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసుకోవడం ఆనందం గా ఉందన్నారు. జిల్లా అభివృద్ధి కోసం మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తాను ఎంతో కృషి చేస్తున్నామని, ఈ విషయాన్ని అందరూ గ్రహించాలని సూచించారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రాజ్‌కుమార్, ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ ప్రతినిధులు అప్పలనాయుడు, మధుసూదనరావు, ఎస్. రాజేశ్వరరావు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్‌ల ఏర్పాటుకు ముందుకు రావాలి

- సెంచూరియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు

నెల్లిమర్ల రూరల్: విద్యార్థులు స్టార్టప్‌ల ఏర్పాటుకు ముందుకు రావాలని సెంచూరియన్ యూని వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు కోరారు. మండలం లోని టెక్కలి వర్సిటీలో సెంచూరియన్ కోడింగ్ క్లబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యా ర్థులు ఉద్యోగం సాధిం చడం గొప్ప కాదని, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగలన్నారు. కోడింగ్ నేర్చుకునే వారికి ప్రపంచ వ్యాప్తం గా వివిధ రంగాల్లో అవ కాశాలు ఉంటాయని చెప్పారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగ ణంలో కుట్టు యంత్రాల రెండో యూనిట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వీసీ పీకే మహంతి, గ్రామ తరంగ్ శిక్షణ కేంద్రం సీఈఓ బాబుశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.